కోలాటాలు, పోతరాజులతో నిరసన

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, డిసెంబర్ 17 : ఏళ్లుగా శ్రమ దోపిడీకి గురవుతున్న సమగ్ర శిక్షా సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో వినూత్న నిరసన తెలిపారు. సమ్మెలో భాగంగా దీక్షా శిబిరం నుంచి ఎల్లమ్మ టెంపుల్ వరకు బోనాలతో భారీ ర్యాలీ నిర్వహించి ఎల్లమ్మతల్లికి నైవేద్యం సమర్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయినా తమ సమస్యల పరిష్కారంపై ఊసే లేదన్నారు. రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ నిలబెట్టుకొని కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగుల సమ్మెకు మద్దతు తెలిపారు. అనంతరం ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజా, కుల సంఘాలు, సీఐటీయూ నాయకులు ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగులకు సంఘీభావం తెలిపాయి. కార్యక్రమంలో ఎస్‌ఎస్‌ఏ ఉమ్మడి జిల్లా జేఏసీ అధ్యక్షుడు శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి యాదగిరి, కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎండీ ఖాజామైనొద్దీన్, నాయకులు అన్వర్‌బాషా, ఎండీ ఇక్రమ్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

నారాయణపేట టౌన్, డిసెంబర్ 17 : సమగ్ర శిక్షా ఉద్యోగుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తపస్ రాష్ట్ర అధ్యక్షుడు హనుమంతరావు, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వేణుగోపాల్ అన్నారు. పట్టణంలోని మున్సిపల్ పార్క్ వద్ద సమగ్ర శిక్షా ఉద్యోగులు చేపట్టిన సమ్మెను ఉద్దేశించి వారు మాట్లాడారు. జీవో నెంబర్ 16పై హైకోర్టు తీర్పును సాకుగా చూపిస్తూ రెగ్యులర్ చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదన్నారు. రోస్టర్ ద్వారా ఎంపికైన వారని, సులభంగా రెగ్యులర్ చేయవచ్చన్నారు. కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్షుడు శేర్‌కృష్ణారెడ్డి, నాయకులు బాలరాజు, ఉద్యోగులు విజయ, శాలిని, రాజ్యలక్ష్మి, మహిపాల్, రాజు, రాజశేఖర్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

బోనాలతో ర్యాలీ నిర్వహిస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు

జడ్చర్లను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

జడ్చర్ల/నవాబ్‌పేట, డిసెంబర్ 17 : జడ్చర్లను రెవెన్యూ డివిజన్ చేయాలని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి మంగళవారం అసెంబ్లీలో కోరారు. రాష్ట్రంలో కొత్త రెవెన్యూ డివిజన్లు, కొత్త మండలాల ఏర్పాటుపై మంగళవారం అసెంబ్లీలో జర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జడ్చర్లను రెవెన్యూ డివిజన్ చేయాలని ప్రజలు కోరుతున్నారని, అలాగే కొల్లూరును మండలంగా ఏర్పాటు చేయాలని కోరారు.

రేపు సాహిత్య సంస్కృతిపై జాతీయ సెమినార్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, డిసెంబర్ 17 : ఆధునిక సమాజంలో వేగంగా మారుతున్న సాహిత్య సంస్కృతిని అందిపుచ్చుకొని పాలమూరుకు ప్రపంచ స్థాయిలో మరింత వన్నె తేవాలని పాలమూరు యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ శ్రీనివాస్ సూచించారు. 'హైబ్రిడిటీ అండ్ బిలాంగింగ్ ఇంగ్లీష్ ఇన్ ఏ ట్రాన్సిషనల్ వరల్డ్' అనే అంశంపై ఈ నెల 19న క్రిస్టియన్‌పల్లిలోని ప్రభుత్వ ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో నిర్వహించే జాతీయ సదస్సుకు సంబంధించిన బ్రోచర్లు ఆవిష్కరించారు. సదస్సుకు కీనోట్ స్పీకర్‌గా ప్రముఖ కవి, నవల రచయిత రఘుపతి, జేఎన్‌టీయూ పులివెందుల అసోసియేట్ ప్రొఫెసర్ డా.సాంబయ్య హాజరు కానున్నారని తెలిపారు.

ఏఎన్‌ఎంల ముందస్తు అరెస్ట్

మరికల్, డిసెంబర్ 17 : వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న రెండో ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాలని హైదరాబాద్ సభకు తరలివెళ్తుండగా మంగళవారం మరికల్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో గీత, శోభారాణి, మంజుల, వరలక్ష్మి తదితరులు ఉన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Mudavath Jayaram S/o Mudavath Gopya Naik, aged 26 years, Occ: Self Employee, R/o H.No.2-26, Janya Naik thanda, Guddimalkapur, Hanwada Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower / Joint Property holder,** M.Naresh S/o M. Shankar, aged 24 years, Occ: Self Employee R/o H.No.2-24, Janya Naik thanda, Guddimalkapur, Hanwada Mandal, Mahabubnagar Dist.,- **Co-Applicant / Joint Property holder,** Genitha W/o Mudavath Jayaram, aged 24 years, Occ: House hold R/o H.No.2-26, Janya Naik thanda, Guddimalkapur, Hanwada Mandal, Mahabubnagar Dist., **Co-Applicant** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్థి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part and parcel of residential house plot No.67 total extent 143.44 Sq.yards, in Sy.Nos.31/P, 35/P, 36/P, 37/P & 49 named as "Platinum City" situated within the limits of Macharam Village, Balanagar Mandal, Mahabubnagar Dist.
Bounded by: East: 30 ft. Road, **West:** Plot No.88, **North:** Plot No.66, **South:** Plot No.68.

K. CHANDRA MOULI, B.Com., LLB,
Advocate, New Gunj, Hanuman Nagar,
Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Anupati Ravikumar S/o Anupati Venkataiah, Aged 34 years, Occ: Pvt. Employee, R/o H.No.10-4-72/1, SC Colony, Yenugonda, Mahabubnagar **Applicant / Borrower / Joint Property holder,** Anupati Ramakrishna S/o Anupati Venkataiah, aged 31 years, Occ: Pvt. Employee, R/o H.No.10-4-72/1, SC Colony, Yenugonda, Mahabubnagar - **Co-Applicant / Joint Property holder,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్ నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (7) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్ నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part and parcel of residential house No.10-4-72/1, total extent 71.58 Sq.yards, ground floor RCC roof plinth area 489.30 Sq.fts., first floor tin roof 363.84 Sq.fts., situated at Yenugonda, Mahabubnagar.
Bounded by: East: CC Road, **West:** House of Kotha Venkataiah, **North:** House of A. Yadamma, **South:** CC Road.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar,
Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ దిగువ ఆస్తులను కొనుగోలు చేయదలిచారు: 1) శ్రీ చిక్కొండ భీమయ్య, తండ్రి: శ్రీ పెంటయ్య (యజమాని) (టైటిల్ డీడ్ కమ్ పాస్‌బుక్ నెం. T01200160677 కలదు)కి చెందిన కొత్తూర్ గ్రామం, మిడ్జిల్ మండలం, మహబూబ్‌నగర్ జిల్లా వద్ద గల సర్వే నెం. 109/ఐ లో ఎక. 3.00 గుంటల్లో ఎక. 0-33 Gts. విస్తీర్ణపు వ్యవసాయ భూమి యావత్తు మరియు 2) శ్రీ ఏదుల నరసింహ, తండ్రి: శ్రీ రాములు (యజమాని) (టైటిల్ డీడ్ కమ్ పాస్‌బుక్ నెం. T01200160696 కలదు)కి చెందిన కొత్తూర్ గ్రామం, మిడ్జిల్ మండలం, మహబూబ్‌నగర్ జిల్లా వద్ద గల సర్వే నెం. 108/ఊ లో ఎక. 0.07 గుంటలు, సర్వే నెం. 109లో ఎక. 1.00 గుంటలు, సర్వేనెం. 110/రు లో ఎక. 0.17 గుంటలు మరియు సర్వే నెం. 110/రూ లో ఎక. 0.17 గుంటలు, మొత్తం ఎక. 2.34 గుంటల్లో ఎక. 2-01 గుంటల విస్తీర్ణపు వ్యవసాయ భూమి యావత్తు.

ఎవరికైనా పై సదరు విషయానికి సంబంధించి ఏదేని అభ్యంతరం లేదా ఇతర సమాచారం కలిగి ఉన్నచో వారు సదరు ప్రకటన తేదీ నుండి ఏడు (7) రోజులలోగా వ్రాతపూర్వకంగా అభ్యంతరాలను మరియు అన్ని సంబంధిత డాక్యుమెంట్లతో దిగువ సంతకందారును సంప్రదించవచ్చును. ఎలాంటి అభ్యంతరాలు అందనిచో ఎటువంటి క్లెయిమ్‌లు లేవని భావించబడును మరియు ఆ తరువాత అందిన ఏవేని క్లెయిమ్‌లు పరిగణించబడవు. నా క్లయింట్ సేల్‌డీడ్ రిజిస్ట్రేషన్‌తో ముందుకు సాగుతారు.

దేవాకర్.పి, అడ్వకేట్
ప్లాట్ నెం. 180/పి, త్రిమూర్తి కాలనీ, రోడ్ నెం. 4, మహేంద్ర హిల్స్, సికింద్రాబాద్-500 026,
ఫోన్: 27055585 / 27716501 / 27731757/ 27735558, మొబైల్ నెం. 9849025380.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Pathlavath Narsimha S/o Pathlavath Punya, aged 51 years, Occ: Agriculture R/o Medigadda thanda, H/o Mothi Ghanpur Village, Balanagar Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (7) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part and parcel of Dhaba bearing No.2-9 along with open place, total extent 149.94 Sq.yards, in Sy.No.427/AA situated within the limits of Rangareddyguda Village, Balanagar Mandal, Mahabubnagar Dist.,
Bounded by: East: Land of Vender, **West:** 200 ft wide NH7 road leads to Bangalore to Hyderabad, **North:** Plot of Saritha, **South:** Land of B. Ram Reddy

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar,
Mahabubnagar. Cell: 9440330760

కౌకుంట్లలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

చిన్నచింతకుంటలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

అడ్డాకులలో వినతిపత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

మూసాపేట : సంకలమద్దిలో వినతిపత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

హక్కులను కాలరాస్తున్న కాంగ్రెస్

- భూములివ్వకుంటే జైలులో పెడతారా?
- లగచర్ల రైతులకు మద్దతుగా బీఆర్‌ఎస్ నిరసనలు
- సర్కారు తీరును నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహాలకు వినతులు

నారాయణపేట : అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

నారాయణపేట, డిసెంబర్ 17 : రేవంత్‌రెడ్డి అరాచకాల నుంచి లగచర్ల రైతులను కాపాడాలని బీఆర్‌ఎస్ నాయకులు నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు విజయ్‌సాగర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా రాజ్యాంగాన్ని కాలరాస్తోందన్నారు. దళిత, గిరిజనులు ఈ రాజ్యాంగ వ్యతిరేక చర్యల వల్ల తీవ్రంగా అణిచివేతకు గురవుతున్నారని తెలిపారు. లగచర్ల రైతులపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని, వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, మండల అధ్యక్షుడు రాములు, కౌన్సిలర్ గురులింగప్ప, నాయకులు సుదర్శన్‌రెడ్డి, జగదీశ్, రాములు, లక్ష్మణ్, రాజు, శ్రీనివాస్‌రెడ్డి, ఆరిఫ్, రఘు, శేఖర్, అనిల్, రాంరెడ్డి, ప్రకాశ్, సురేందర్ రెడ్డి, మీరా, జావేద్, సతీష్, ఫిరోజ్, అట్టు, వెంకట్, ఆనంద్, శశి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసులు ఎత్తివేయాలి

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), డిసెంబర్ 17 : లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి వెంటనే విడుదల చేయాలని చిన్నచింతకుంట మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కోట రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కౌకుంట్ల, చిన్నచింతకుంట మండల కేంద్రాల్లో అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేశారు.

జడ్చర్లలో..

జడ్చర్ల, డిసెంబర్ 17 : పట్టణంలోని సిగ్నల్‌గడ్డలో అంబేద్కర్ విగ్రహానికి బీఆర్‌ఎస్ నాయ కులు పూలమాలలు వేసి మంగళవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం తాసీల్దార్ బ్రహ్మంగౌడ్‌కు లగచర్ల రైతులకు జరుగుతున్న అన్యాయంపై వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత, వైస్ చైర్మన్ రామ్మోహన్, కౌన్సిలర్లు ప్రశాంత్‌రెడ్డి, మహేశ్, చైతన్య, రఘురాంగౌడ్, జ్యోతికృష్ణారెడ్డి, సతీష్, ఉమాదేవి, నవనీత, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రఘుపతిరెడ్డి, నాయకులు యాదయ్య, మురళి, నర్సింహులు, ఇంతియాజ్‌ఖాన్, రామ్మోహన్, కరాటేశ్రీను, వెంకటరమణ, బాలు, విజయ్, మాజీ సర్పంచులు రవీందర్‌రెడ్డి, శ్రీనివాసులుగౌడ్, నర్సింహులు, రవినాయక్, వెంకటేశ్, పర్మటయ్య తదితరులు ఉన్నారు.

రైతులను వేధించడం అప్రజాస్వామికం..

మూసాపేట(అడ్డాకుల), డిసెంబర్ 17 : రైతులపై అక్రమ కేసులు బనాయించి వేధించడం అప్రజాస్వామికమని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం అడ్డాకులలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, జయన్నగౌడ్, ఖాజాగౌరి, బాలరాజు, శ్రీనివాసులు, మహేశ్, రమేశ్, కొండన్న, కృష్ణయ్య, రామచంద్రయ్య, నాగన్న, రామకృష్ణ తదతరులు పాల్గొన్నారు.

మూసాపేటలో..

మూసాపేట మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు మూసాపేట మండలంలోని సంకలమద్ది జాతీయ రహదారిపై అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఇంద్రయ్యసాగర్, లక్ష్మీనరసింహ యాదవ్, చంద్రశేఖర్, రవీందర్‌గౌడ్, కొండయ్య, జమీర్ తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్రలో..

దేవరకద్ర, డిసెంబర్ 17 : అక్రమ కేసులను ఎత్తి వేయాలని దేవరకద్ర సహకార సంఘం అధ్యక్షుడు డోకూర్ నరేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు జెట్టి నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం దేవరకద్రలో అంబ్కేదర్ విగ్రహనికి వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్‌యాదవ్, ఆంజనేయులు, చల్మారెడ్డి, సయ్యద్‌గౌస్, షరీఫ్, మజర్, భాస్కర్‌రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, బాలరాజు, రాములు తదితరులు పాల్గొన్నారు.

మహ్మదాబాద్‌లో..

మహ్మదాబాద్, డిసెంబర్ 17 : నంచర్లలో ఉమ్మడి మండల బీఆర్‌ఎస్ నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్‌రాంరెడ్డి, ఉమ్మడి మండలాధ్యక్షుడు పెంట్యానాయక్, బిక్షపతి, నాయకులు గోపాల్‌రెడ్డి, ఉప్పరి గోపాల్, రఘు, రవినాయక్, బాలాజీ, హన్మయ్య, వెంకట్‌రెడ్డి, తిర్మల్‌రెడ్డి, కిష్టయ్య, సాబేర్, శంకరయ్య, మల్లికార్జున్, వెంకట్రాములు, శ్రీను, రాజు, అంజి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రైతులపై కేసులు ఎత్తివేయాలి

ఊట్కూర్, డిసెంబర్ 17 : లగచర్ల రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని మాజీ జెడ్పీటీసీ అరవింద్ కుమార్ డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్ పిలుపుమేరకు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్‌ఎస్ నాయకులు మంగళవారం నిరసన చేపట్టారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఎల్లాగౌడ్, లక్ష్మీరెడ్డి, తరుణ్, వెంకటేశ్‌గౌడ్, ఆనంద్ రెడ్డి, ఒబేదుర్ రహెమాన్, గంగాధర్ చారి తదితరులు పాల్గొన్నారు.

లగచర్ల రైతులకు విముక్తి కల్పించాలి

మక్తల్, డిసెంబర్ 17 : కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాల నుంచి లగచర్ల రైతులకు విముక్తి కల్పించాలని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజేశ్‌గౌడ్, నాయకుడు రాజుల ఆశిరెడ్డి తెలిపారు. మంగళవారం మక్తల్ జాతీయ రహదారిపై ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయాన్ని నమ్ముకొని బతుకుతున్న రైతుల నుంచి రేవంత్‌రెడ్డి సర్కార్ బలవంతంగా భూములను లాక్కోవాలని ప్రయత్నించడంతోపాటు థర్డ్ డిగ్రీ ప్రయోగించారన్నారు. అంతేకాకుండా గుండెపోటు వచ్చిన రైతుకు బేడీలు వేసి దవాఖానకు తీసుకెళ్లడం దారుణమన్నారు. లగచర్ల రైతులపై పెట్టిన కేసులను వెంటనే వెనక్కి తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఉద్యమం చేస్తాం..

మాగనూర్, డిసెంబర్ 17 : లగచర్ల రైతులకు బీఆర్‌ఎస్ అండగా ఉంటుందని, వారికి అన్యాయం జరిగితే ఉద్యమాలు చేసేందుకైనా వెనుకాడబోమని మండలాధ్యక్షుడు ఎల్లారెడ్డి, నాయకుడు రాజుల ఆశిరెడ్డి హెచ్చరించారు. మంగళవారం జాతీయ రహదారిపై ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. లగచర్ల రైతులపై పెట్టిన కేసులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పీఏసీసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, నాయకులు నర్సింహులు, మల్‌రెడ్డి, మారెప్ప, సుదర్శన్‌గౌడ్, లక్ష్మణ్, మధుసూదన్‌రెడ్డి, జమీల్, సలీం, తిప్పిరెడ్డి, రాములు, అశోక్‌గౌడ్, అశోక్, రవికుమార్, ఈశ్వర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల అరెస్ట్..

కోస్గి/మద్దూరు, డిసెంబర్ 17 : బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు హైదరాబాద్‌కు వెళ్తారనే ఉద్దేశంతో మంగళవారం కోస్గి పట్టణంలోని గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ రామకృష్ణతోపాటు నాయకులు వెంకట్‌నర్సింహులు, జనార్దన్‌రెడ్డి, సాయప్ప, శ్రీను, నర్సింహులు, అంజి,సలీం, గోపాల్, జగదీశ్, శివకుమార్‌ను తదితరులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. రైతుల చేతులకు బేడీలు వేయడం నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. రైతుల పక్షా పోరాడుతామని స్పష్టం చేశారు.

కోస్గి పోలీస్‌స్టేషన్‌లో బీఆర్‌ఎస్ నాయకులు

జడ్చర్లలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

దేవరకద్ర: అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న నేతలు

మద్దూరు పోలీస్‌స్టేషన్‌లో బీఆర్‌ఎస్ నాయకులు

ఊట్కూరు : అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు

మక్తల్ : అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన నాయకులు

మహ్మదాబాద్ : అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న నేతలు

మార్కెట్లపై అవగాహన పెంచుకోవాలి

- కలెక్టర్ విజయేందిరబోయి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, డిసెంబర్ 17 : మామిడి రైతులు నూతన ఆధునిక టెక్నాలజీ, సాంకేతిక పద్ధతులపై అవగాహన పెంచుకొని మంచి దిగుబడులు పొందడంతోపాటు స్వదేశీ, విదేశీ మార్కెట్లపై అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ విజయేందిరబోయి సూచించారు. క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (సీడీపీ) కింద మామిడి తోటల నమోదు, సేంద్రియ ధ్రువీకరణ, ఎగుమతి, దేశీయ మార్కెటింగ్, ఎగుమతి అంశాలపై మంగళవారం కలెక్టరేట్‌లో ఉమ్మడి జిల్లాలోని ఆదర్శ రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ మార్కెట్లో పోటీ పడే విధంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం హార్టికల్చర్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం అనే పథకాన్ని అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను (మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ-గద్వాల, నారాయణపేట) మామిడి పంటకు ఎంపిక చేసి ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం ప్రారంభించిందన్నారు. ఉమ్మడి జిల్లాలో 17వేల మందికి పైగా రైతులు 52,912 ఎకరాలలో మామిడి పండ్ల సాగు చేస్తున్నారని అన్నారు. ఈ ప్రాజెక్టుకు రూ.165కోట్ల బడ్జెట్‌తో ప్రసాద్ సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్‌ను అమలు ఏజెన్సీగా జాతీయ ఉద్యాన బోర్డు (ఎన్‌బీహెచ్) ద్వారా ఎంపిక చేసినట్లు తెలిపారు.

జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ విజయేందిరబోయి

ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

- డీఐజీ ఎల్‌ఎస్ చౌహాన్

మహబూబ్‌నగర్, డిసెంబర్ 17 : పోలీసు ఉద్యోగం ఒత్తిడితో కూడుకున్నదని, విధులతో పాటు ఆరోగ్యంపై కూడా జాగ్రత్తలు తీసుకోవాలని జోగుళాంబ జోన్-7 డీఐజీ ఎల్‌ఎస్ చౌహాన్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పరేడ్ మైదానంలో జిల్లా పోలీసు సిబ్బందికి కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతరం శ్రమిస్తున్నా పోలీసులు ఆరోగ్యవంతులుగా ఉండి ఆరోగ్య సూచనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్పీ జానకి, అదనపు ఎస్పీ రాములు, ఏఆర్ ఏఎస్పీ సురేశ్ కుమార్, డీఎస్పీ రమణారెడ్డి, కేర్ హాస్పిటల్ డాక్టర్లు ప్రణీత్, విశ్వనాథ్, జ్యోతి, అంకాలజీ, సందేశ్ పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్ల సేవలు అమూల్యమైనవి

- మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, డిసెంబర్ 17 : సీనియర్ సిటిజన్లు సమాజానికి అమూల్యమైన సేవలు అందించారని, వారి అనుభవం యువతకు మార్గదర్శకంగా నిలుస్తుందని ఎస్పీ జానకి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆమె హాజరై మాట్లాడారు. సీనియర్ సిటిజన్ల భద్రత, సంక్షేమానికి పోలీసుశాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. అనంతరం సినియర్ సిటిజన్లను సన్మానించారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

నవాబ్‌పేట, డిసెంబర్ 17 : కట్టుకున్న భర్తకు కొన్నేండ్ల కిందటే దూరమవగా.. ఉన్న ఒక్కగానొక్క కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా కన్న తల్లి మనోవేదనకు గురై తనువు చాలించిన సంఘటన మహబూబ్‌నగర్ జిల్లాలో చోటు చేసుకున్నది. ఎస్సై విక్రమ్ కథనం మేరకు.. నవాబ్‌పేట మడల కేంద్రానికి చెందిన ఎరుకలి అనుసూయ(47) భర్త నుంచి కొన్నేండ్ల కిందట విడిపోయి స్థానికంగా హోటల్ నిర్వహిస్తూ జీవనోపాధి పొందుతున్నది. ఆమె కొడుకు సాయి కుమార్ ఆరు నెలల కిందట రోడ్డు ప్రమాదంలో కొడుకు మృతి ఆమెను తీవ్రంగా కలిచివేసింది. తర్వాత మానసిక క్షోభకు గురైన ఆమె ఈనెల 14న ఇంట్లో పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో ఉండగా.. స్థానికులు గుర్తించి జిల్లా దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★హరి డే కేర్ ఆసుపత్రిలో పని చేయుటకు నర్సింగ్ స్టాఫ్ కావలెను. సంప్రదించవలసిన సెల్ నెం.8328035779.
NT- MBNR

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

వీధి లైట్లు ప్రారంభం

మూసాపేట, డిసెంబర్ 17 : మండలంలోని వేముల, దాసరిపల్లి గ్రామాల్లో హైమాస్ట్, వీధి లైట్లను దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూధన్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. వేములలో హైమాస్ట్ లైట్లతోపాటు ఎస్‌జీడీ ఫార్మా కంపెనీ సౌజన్యంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్లను, వేముల నుంచి జాతీయ రహదారి వరకు ఏర్పాటు చేసిన వీధి దీపాలను పరిశ్రమ సీఈవో దీప్‌సూద్‌తోపాటు కలిసి ప్రారంభించారు. విద్యార్థులకు సైకిళ్లను అందజేశారు.

హైదరాబాద్ తరలిన కార్మికులు

ధన్వాడ, డిసెంబర్ 17 : గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం మంగళవారం హైదరాబాద్‌కు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బాలకృష్ణ, బాలస్వామి, లక్ష్మయ్య, నిరంజన్, హుస్సేన్, కుర్మయ్య, నర్సింహ, వెంకటేశ్ పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

బాలానగర్, డిసెంబర్ 17 : ప్రభుత్వం నిర్దేశించిన కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డీఈవో ప్రవీణ్‌కుమార్ బాలానగర్ కస్తూర్బా పాఠశాల నిర్వాహకులకు సూచించారు. మంగళవారం ఆయన కస్తూర్బా విద్యాలయాన్ని తనిఖీ చేసి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.

మెనూ ప్రకారం భోజనం వడ్డించాలి

నవాబ్‌పేట, డిసెంబర్ 17 : మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను మంగళవారం డీఈవో ప్రవీణ్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్ షెడ్‌లో సరుకులు, వంటల నాణ్యత, శుభ్రతను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

కస్తూర్బా పాఠశాల తనిఖీ

నారాయణపేట టౌన్, డిసెంబర్ 17 : విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని జెడ్పీ సీఈవో భాగ్యలక్ష్మి సూచించారు. మంగళవారం పట్టణంలోని కస్తూర్బా పాఠశాలను ఆమె సందర్శించారు. విద్యార్థులకు వడ్డించే భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందించాలని ఆదేశించారు.

భూసేకరణ పూర్తి చేయాలి

దేవరకద్ర, డిసెంబర్ 17 : మండలంలోని వెంకటాయపల్లి సమీపంలో డబుల్ రైల్వే లైన్ కోసం భూసేకరణ త్వరగా పూర్తి చేయాలని ఆర్డీవో నవీన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం తాసీల్దార్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. మహబుబ్‌నగర్ నుంచి కర్నూల్ వరకు డబుల్ రైల్వే నిర్మాణం కోసం భూసేకరణ చేస్తుండడంతో అధికారులు భూములు కోల్పోతున్న రైతుల వివరాలు సేకరించాలని సూచించారు. కార్యక్రమంలో డీటీ దీపిక, ఆర్‌ఐలు శరత్, సరిత ఉన్నారు.

పెట్రోల్ పోసుకొని విద్యార్థిని ఆత్మహత్య

మిడ్జిల్, డిసెంబర్ 17 : మండలంలోని దోనూర్‌కు చెందిన శ్రీలత(17) మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమనించిన చుట్టుపక్కల వారు మంటలు ఆర్పి 108లో జడ్చర్ల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి 8గంటలకు మృతిచెందినట్లు ఎస్సై శివనాగేశ్వర్ నాయుడు తెలిపారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దార్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.